తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి | జగిత్యాల కామారెడ్డి
సోమవారం
10.03.2025
పేజీలు : 08
Follow :

# సర్పంచ్ అభ్యర్థులకు సవాళ్లెన్నో..

**శంకరపట్నం నవంబర్ 28 (జనంసాక్షి):** దాదాపు రెండు సంవత్సరాలకు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముఖ్యంగా సర్పంచ్ గా బరిలో నిలిచే అభ్యర్థులకు ఆయా గ్రామాల్లోని కీలక సమస్యలు వెంటాడుతున్నాయి. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం గ్రామ అభివృద్ధి కావలసిన అనేక రకాల సమస్యలు పోటీపడే అభ్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మాజీ సర్పంచ్ లు వారికి రావల్సిన బిల్లులు రాక సతమతమవుతున్నారు. ఓ దశలో వారి బకాయిలను చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్ల సంఘం ప్రభుత్వానికి విన్నవించిందంటే సర్పంచ్ల ఆర్థిక సమస్యలను ఎంతలా ఉందో అర్ధమవుతుంధీ. అందుకే సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు ఆశావాహులు పోటీ చేయడానికి కాస్తా ఆలోచిస్తున్నారు. పోటీలో ఉండె అభ్యర్థులు ఓట్లు అడగడానికి వెళ్తే ప్రజలు నిలదీసే అవకాశము లేకపోలేదు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో మాజీ సర్పంచులు సైతం బరిలో నిలిచే అవకాశం ఉంది. వారు చేసిన అభివృద్ధి పై ప్రజలు ప్రశ్నించే అవకాశం ఉంది. దీంతో ఈ ఎన్నికల్లో బరిలో ఉండాల్సిన ఉండే అభ్యర్థులు ఇలా అనేక సవాళ్ళను ఎదుర్కొనే అవకాశముంది. అలాంటి సమస్యల్లో కొన్ని శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామపంచాయతీలో అనేకం చోటుచేసుకున్నాయి. మండల కేంద్రానికి అనేక గ్రామాల ద్వారా రాకపోకలు నిర్వహిస్తుంటారు.



గ్రామం గుండా వెళ్లే కేశవపట్నం కరీంపేట రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం, వాహనదారులకు ఇబ్బందికరంగ మారింది. దశాబ్దాలుగా ప్రజలు రోడ్డు విస్తరణను కాంక్షిస్తున్నప్పటికి అది ఇప్పటికీ కలగానే మిగిలింది. దీంతోపాటు రైతులకు ఎంతగానో ఉపయోగపడే వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం శోచనీ అంశంగా మారింది. అలాగే కేశవపట్నం గ్రామం నుండి చెర్లపల్లి వెళ్లే దారి కంకర తేలి గుంతలతో రోడ్డు అద్వానంగా తయరయ్యింది. ప్రజలు ఎప్పటినుండో రోడ్డు నిర్మాణం కోరుకుకుంటున్నా ఆది నేరవేరక ప్రజలు అసహనంతో ఉన్నారు. అది కూడా ప్రదాన సమస్యగా మారింది. కేశవపట్నం పాత బస్టాండ్ నుండి ఎల్లమ్మ టెంపుల్ వరకు గల ఊరి పాత దారిని సీసీ రోడ్డు వేయడంలో గత పాలకులు విఫలమయ్యారు. వీటితోపాటు గ్రామాల్లో కొన్ని ఏరియాలో డ్రైనేజీల నిర్మాణం లేక ప్రజలు నిలిచి ఉన్న నీటిలో దోమలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి అనేక రకాల సమస్యలు కేశవపట్నం గ్రామాన్ని వెంటాడుతున్నాయి. అయితే ఈసారి సర్పంచులుగా బరిలో నిలిచే అభ్యర్థులలో ఈ సమస్యలను తీర్చే వారి కే మా ఓటు అంటున్నారు గ్రామ ప్రజలు. వారే సర్పంచిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి అనేక సమస్యలు మండలంలోని పలు గ్రామాల్లో చోటుచేసుకున్నాయని సర్పంచ్ అభ్యర్థిగా ఉండే ఆశావాహులు పెర్కొన్నారు. ఇలాంటి సమస్యలతో ముందుకు ఎలా వెళ్లాలో అర్థం కాక సతమతమవుతున్నారు. అందుకే సర్పంచ్ అభ్యర్థులుగా నిలిచే వారు జరభద్రం సుమా అంటూ సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

బోధన్, నవంబర్ 28 ( జనంసాక్షి ) : బోధన్ మండలం అమ్దాపూర్ క్లస్టర్ పరిధిలో నిర్వహిస్తున్న సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ కేంద్రాలను శుక్రవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ముగించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట డిఆర్డిఓ ఏవో మధుకర్, బోధన్ ఎంపీడీవో కిషోర్, బోధన్ మండల తహసీల్దార్ విఠల్, అధికారులు ఉన్నారు.

## ప్రజసేవ కోసం.. ఉద్యోగం వదిలి..

### సర్పంచ్ పోటీలో తిరుపతి:



**రాయికల్ నవంబర్(జనంసాక్షి):** రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు బాణోత్ తిరుపతి తన గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఊరి మీద ప్రేమతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు అందుకు నిబంధనల ప్రకారం అడ్డు వస్తుందని తన ప్రభుత్వ ఉద్యోగం అయిన అనస్థీషియా టెక్నీషియన్ కు సైతం రాజీనామా చేసి సర్పంచ్ బరిలో పోటీలో ఉన్నారు గతంలో కూడా గ్రామ అభివృద్ధి కోసం పోటీ చేసే ఆలోచనతో ఓ ఉద్యోగాన్ని వదులుకున్నట్లు ఆయన తెలిపారు ఊరు మీద ఉన్న అభిమానంతో ఉన్న ఊరు కన్నతల్లి కాబట్టి కన్నతల్లి లాంటి వరకు సేవ చేయాలని సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేయుటకు ముందుకు వచ్చినట్లు తిరుపతి తెలిపారు.



## తల్లిని కాపాడేందుకు పోయి.. తనువు చాలించిన కుమారుడు

### మానేరు వాగులో దూకి తల్లీ కొడుకుల బలవన్మరణం.


### సిరిసిల్లలో విషాద ఛాయలు.

సిరిసిల్ల టౌన్ 2 నవంబర్ 28 (జనంసాక్షి) తల్లిని కాపాడేందుకు పోయి తల్లీ కొడుకులు ఇద్దరు ప్రాణాలు పోగొట్టుకున్న విషాదం సిరిసిల్లాలో చోటు చేసుకోంది. శుక్రవారం సిరిసిల్ల పట్టణానికి చెందిన లలిత కనిపించకపోవడంతో కొడుకు అభిలాష్ తల్లి కోసం వెతుకుతున్నాడు. తల్లి లలిత కోసం వెతుకుతున్న క్రమంలో సిరిసిల్ల పట్టణ శివారులోని మానేరు వాగులో దూకి లలిత ఆత్మహత్య చేసుకున్న. విషయాన్ని తెలుసుకున్న కుమారుడు అభిలాష్ సైతం మానేరువాగులో దూకి నట్లు స్థానికులు తెలిపారు. అభిలాష్ సిరిసిల్ల సర్దాపూర్ 17వ బెటాలియన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. తల్లి కొడుకు లు మృతి చెందడంతో సిరిసిల్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నాయకుడుగా కాదు సేవకుడిగా పనిచేస్తా

### డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**నిజంసాగర్ నవంబర్ 28 (జనంసాక్షి)** కాంగ్రెస్ అధిష్టానం తన మీద ఎంతో నమ్మకంతో జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని సమకూర్చినందుకు జిల్లాలోని అన్ని మండలాల ప్రజలకు నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిలా పనిచేస్తానని నూతన డిసిసి జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. డిసిసి అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత మొదటిసారిగా జుక్కల్ నియోజకవర్గానికి విచ్చేశారు. శుక్రవారం నాడు మండలంలోని నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జునులకు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి భారీ ఎత్తున కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పిట్లం మండలంలోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి పథకాలను అందించకుండా మోసం చేసిందని మండిపడ్డారు. అనంతరం నూతన డిసిసి అధ్యక్షుడికి నియోజకవర్గం మండలాల నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడ్వకేట్ రామ్ రెడ్డి, మల్లూరు గ్రామ నివాసి ఎన్ఆర్ఐ భుజంగారి భాస్కర్ రెడ్డి సాయి పటేల్, మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ కృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, సి డి సి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, బుడిమే శ్రీనివాస్, గొల్ల హనుమాన్లు, పెద్ది అంజయ్య, నాగంపల్లి కృష్ణ, బింగి శ్రీధర్, బింగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గీతె.

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తంగళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం రోజున ఎస్పీ మహేష్ బి. గీతె ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రిజిస్టర్ ను పరిశీలించి ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్ళుటకు సమాచారం ఉంటే పోలిస్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట సిఐ మొగిలి చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.





# సంతోషిమాత దేవాలయ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

### ఆలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు

**కరీంనగర్, నవంబర్ 28 (జనంసాక్షి) :**కరీంనగర్ పట్టణం - సంతోష్ నగర్ లోని సంతోషి మాత దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ఈ నెల 28న శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషిమాత దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు మాట్లాడుతూ... శుక్రవారం రోజు తెల్లవారు జామున ఉ.6.00 గంటలకు అభిషేకాలు, కుంకుమ పూజ, అర్చనలు, 9.00 గంటలకు హెూమం నిర్వహించారని తెలిపారు. అమ్మ వారికి ఒడిబియ్యంలో పెట్టిన చీరలు వేలం వేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని గత 35 సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సెంట్రల్ నాఫెడ్ తెలంగాణ బీఎం జ్యోతి పాటిల్



**బోధన్, నవంబర్ 28 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి సహకార సంఘం పరిధిలో కొనుగోలు చేస్తున్న సోయా కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సెంట్రల్ నాఫెడ్ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ మేనేజర్ జ్యోతి పాటిల్, మార్క్ ఫెడ్ డిఎం మహేష్ కుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోయాకొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సోయా యొక్క తేమ శాతం మరియు నాణ్యత పరిశీలించి తగిన సలహాలు, సూచనలు చేశారు. అలాగే తూకం వేసిన సోయా సంచుల యొక్క నాణ్యతను పరిశీలించడం జరిగింది. గోనె సంచుల తుకాణ్ణి కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారీ, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జీఎం లలిత్ బర్త్-డే వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని జియం కార్యాలయంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులు..ఉద్యోగులు..వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.బొకేలు అందజేసి భారీ కేక్ కట్‌చేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, వేణుహన్మంత రావు, జియం ఆఫేస్ సిబ్బంది, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సి.ఐ.టి.యు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా కార్యదర్శి కోడం రమణ.



**తంగళ్ళపల్లి నవంబర్ 28(జనంసాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిఐటియు నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని తంగళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు టెక్స్టైల్ పార్క్ కార్మికులతో కలిసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పక్షాన నిలబడి అనేక సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కులను కాపాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని అన్నారు. అటువంటి సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలో నవంబర్ 30 ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభ సందర్భంగా కార్మిక వర్గ ఐక్యతను చాటే విధంగా వేలమంది కార్మికులతో భారీ ర్యాలీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలలో గత మహాసభ నుండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించుకోవడం జరుగుతుంది.రాబోయే రోజుల్లో భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు పొందించుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది అని వెల్లడించారు. ఈ మహాసభలలో తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పవర్లూమ్ అనుబంధ రంగాల కార్మికులు, టెక్స్టైల్ పార్క్ కార్మికులు, బీడీ కార్మికులు, హమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ,మున్సిపల్,ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, హాస్పిటల్స్ కార్మికులు, అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ పాల్గొని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరాములు రమేష్ చంద్ర, జిల్లా సదానందం, కోడం వేణు, ఆడెపు రవి, ఆకుబత్తిని శ్రీకాంత్, అన్నదాస్ గంగాధర్, రాజమల్లు, అంబదాస్, నరసయ్య, సంపత్, మహేష్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం..




**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ప్రెస్‌క్లబ్ సౌజన్యంతో కరీంనగర్ మెడ్‌కవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐజేయూ అనుబంధ టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఎం.వంశీ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులతో కలిసి వంశీ, పూదరి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఆధునిక సమాజంలో అనేక రకాల వ్యాధులు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు.ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అనేక ఒత్తిళ్ల మధ్య వృత్తిని కొనసాగించే జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. క్లబ్ విజ్ఞప్తి మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.వైద్య శిబిరానికి హాజరైన సుమారు 150 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.
వివిధ విభాగాలకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టెస్ట్ రిపోర్టులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి గడ్డం శ్యాంకుమార్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, కోల లక్ష్మణ్, చంద్రశేఖర్, పాలకుర్తి విజయ్‌కుమార్,మ్యాజిక్ రాజా,వాసు, సతీష్, మామిడి సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీధర్, శంకర్, ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,హరీష్,అధిక సంఖ్యలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పిల్లలు ఉన్నతస్థాయికి ఎదగాలి..

### నూతన వస్త్రాలను అందించిన ఆర్ఎంఓ డాక్టర్ రాజు..

గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి (సిమ్స్) మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.ఎం.ఓ.గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజు-శివాని దంపతులకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి లో కుమారుడు పుట్టిన సందర్భంగా గురువారం రామగుండం తబితా ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాలను అందించడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు నిరంతరం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, డాక్టర్ రాజు మొదటి నుంచి ప్రభుత్వ స్కూల్, కాలేజీ, మెడికల్ కాలేజీలో విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత స్థాయికి ఎదిగి డాక్టర్‌గా పలువురికి సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.డాక్టర్ రాజు సతీమణి శివాణి ప్రసూతి కోసం ప్రభుత్వ ఆసుపత్రి లో చేయించుకోవడం గొప్ప విషయం అని పలువురికి




ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన నేను చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ, మంచి నడవడితో చదువుకుని డాక్టర్‌గా ఉన్నత స్థాయికి ఎదిగి వైద్య వృత్తి తో పాటు సామాజికంగా సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆశ్రమములో ఉన్న పిల్లలకు నూతన వస్త్రాలను అందించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి కి చెందిన సిబ్బంది శివ, మల్లేష్ లు మరియూ వారి మిత్రబృందం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్‌కుమార్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## సివిల్ డిపార్ట్‌మెంట్‌లో విశ్రాంతి భవనం ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ-1 సివిల్ డిపార్ట్‌మెంట్‌లో విశ్రాంతి భవనం ప్రారంభోత్సవం ఆర్జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు.అనంతరం రిబ్బన్ కత్తిరించి విశ్రాంతి భవనంలో పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ఆర్జీ-1 సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఎందరో అధికారులు..కాంట్రాక్టర్స్ వివిధ పనుల నిమిత్తం వచ్చే పోయే వారికి విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.వివిధ పనులు నిర్వహించాల్సిన సందర్భంగా అందరి అభ్యర్థన దృష్టిలో పెట్టుకొని రూ.3.70లక్షలతో నిర్మించి ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎంతో సంతోషించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, డిజియం సివిల్ వరప్రసాద్, అధికారులు నాగేశ్వరరావు, రవీందర్ రెడ్డి, వసంత్‌కుమార్, హన్మంతరావు, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్ కోసం వినతి



**రామగుండం, జనంసాక్షి :** గోదావరిఖని పట్టణంలోని హెడ్ పోస్టఫీసులో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ.సికింద్రాబాద్ నుండి మంచిరియాలకు ఇన్స్ పెక్షన్ లో భాగంగా.గురువారం వెళుతున్న రైల్వే డివిజనల్ కమర్శియల్ మేనేజర్ విశాల్ అర్జున్‌ను.డిఆర్ యుసిసి సభ్యులు అనుమాస శ్రీనివాస్ వినతిపత్రం ఇచ్చి కోరారు. గతంలో రైల్వే రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ హెడ్ పోస్టాఫీసులో ఉండేదని.గత కొద్దిరోజులుగా వినియోగంలో లేకపోవటంతో. అయ్యప్ప స్వాములు.కుంభమేల లాంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించినట్లు.డిఆర్ యు సీసీ సభ్యులు అనుమాస శ్రీనివాస్ తెలిపాడు.

## ఉన్నత విద్యతోనే అద్భుతమైన భవిష్యత్తు..

### దయ అరుణ

రామగుండం, జనంసాక్షి : విద్యార్థిని. విద్యార్థులు విద్యావంతులుగా ఎదిగినప్పుడే అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని. జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త దయా అరుణ అన్నారు. పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గురువారం. అంతర్గాం మండలంలోని పొట్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బాల్య వివాహల నిర్మూలన అనే అంశం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లింగ వివక్షత. బాలల హక్కులు. ఉన్నత విద్య. ఫోక్సో చట్టం. సఖి సేవలు. మహిళా హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించి. అనంతరం కళాకారులతో అట పాటల ద్వారా చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సంగీత. అంగన్వాడీ టీచర్లు రుక్మిణి. బాగ్య లక్ష్మి. శీ టీమ్ కానిస్టేబుల్ సురేష్. కళాకారులు కాసిపేట అశోక్ తదితరులు పాల్గొన్నారు





## డిసిసి అధ్యక్షుడిని సన్మానించిన మల్లూరు గ్రామస్తులు

**నిజంసాగర్ నవంబర్ 28 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్ష పదవి చేపట్టిన ఏలే మల్లికార్జున్ ను మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నాడు పిట్లం సాయి ఫంక్షన్ హాల్ లో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం లో కార్యకర్తలకు జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమచితస్థానాలను కల్పిస్తున్నారని అందులో భాగంగానే మల్లికార్జున్ కు డిసిసి అధ్యక్ష పదవిని అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదీ రెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొల్ల హనుమాన్లు, సి డి సి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ది అంజయ్య, బుడిమే మైసయ్య, బుడిమే శ్రీనివాస్, నాగంపల్లి కృష్ణ, బింగి శ్రీధర్, బింగి శేఖర్, మల్లూరు తాండ కాంగ్రెస్ నాయకులు నారాయణ, మీనా సింగ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ తాజా మాజీ సర్పంచ్లు



కథలాపూర్,నవంబర్ 28 (జనంసాక్షి):వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం లో అతి పెద్ద గ్రామలైనా తండ్రియాల మరియు గంభీర్ పూర్ నుండి బీజేపీ పార్టీ లోకి తండ్రియాల్ తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు గడీల గంగా ప్రసాద్ మరియు గంభీర్ పూర్ మాజీ సర్పంచ్ గుంటుక మనోహర్ నేడు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావ్ ఆధ్వర్యంలో పార్టీ లో చేరడం జరిగింది.బీజేపీ తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ వికాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడలు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, ఆనంద్ రెడ్డి, జెలందర్, శ్రీను, తిరుపతి, గంగా మల్లయ్య, రాజేష్, లింగమూర్తి, సాయిరెడ్డి బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడపల్లి మేజర్ పంచాయతీకి పోటాపోటీగా నామినేషన్లు

ఎడపల్లి(జనంసాక్షి): ఎడపల్లి మేజర్ పంచాయతీకి సర్పంచుల నామినేషన్ కు పోటాపోటీగా సాగుతుంది. ఈ మేరకు మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులు బరిలో దిగడంతో పాటు మరికొంతమంది సైతం సర్పంచ్ గా నామినేషన్ వేసేందుకు ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి శంకర్ నాయుడు, భారతీయ జనతా పార్టీ నుండి కందగట్ల రాంచందర్, టిఆర్ఎస్ పార్టీ నుండి జావీద్ బాబాతో పాటు వార్డు మెంబర్లకు నామినేషన్ వేయడం జరిగింది. అయితే హేమాహేమీలు సర్పంచ్ బరిలో ఉండడంతో ఎడపల్లిలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది.




# కామారెడ్డి డి.సి.సి అధ్యక్షుడికి ఘన సన్మానం

**కామారెడ్డి జిల్లా ని కాంగ్రెస్ కంచుకోట గా మారుస్తాం ఏ డిసిసి ఏలే మల్లికార్జున్**

**జుక్కల్ నియోజకవర్గ బిడ్డ కి దక్కిన గుర్తింపు**

**: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావ్**



పిట్లం నవంబర్ 28(జనం సాక్షి) కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల నియమించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ కి భారీ స్వాగతం పలికి ఘన సన్మానం చేసిన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావ్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఏలే మల్లికార్జున్ అభిమానులు నర్సింగ్ రావ్ పల్లి క్రాస్ రోడ్ నుండి పిట్లం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభ లో పెద్ద ఎత్తున జుక్కల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావ్ గారు మాట్లాడుతూ, ఏలే మల్లికార్జున్ నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్త జిల్లా పార్టీ యంత్రాంగాన్ని నడిపించే సత్తా ఉన్న నాయకుడు అని కొనియాడారు. అంతే కాకుండా, కష్టపడ్డ కార్యకర్తలకి పార్టీ పదవుల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తా అని తెలిపారు జుక్కల్ నియోజకవర్గ ముద్దు బిడ్డ, నిజాం సాగర్ కి చెందిన ఏలే మల్లికార్జున్ కి డిసిసి పదవి రావడం మన జుక్కల్ నియోజకవర్గానికే గర్వ కారణం అని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో జుక్కల్ లో అన్ని స్థానాలని గెలిపించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కానుక గా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమం లో కామారెడ్డి డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ నేను డిసిసి అధ్యక్షుడు కావడం, నా లాంటి సామాన్య కార్యకర్తలకి లభించిన గౌరవం మరియు గుర్తింపు, కామారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతం పై దృష్టి సారిస్తా, కామారెడ్డి ని కాంగ్రెస్ కంచు కోట గా మారుస్తా, కార్యకర్తల మనోభావాలకి అనుగుణంగా నడుచుకుంటా అని తెలిపారు.

అధే విధంగా, కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం దక్కుతుంది, స్థానిక ఎన్నికల్లో అందరి లీడర్లతో సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ జెండా రెపరెప లాడిస్తామని తెలిపారు.నా పై నమ్మకం ఉంచి, డిసిసి అధ్యక్షుడిగా నియమించినందుకు, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మీనాక్షి నటరాజన్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతా రావ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి మరియు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన సభ లో జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేశారు.

## తనుగులలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

జమ్మికుంట, (జనం సాక్షి):మృతదేహాన్ని సంచిలో మూట కట్టి రోడ్డు ప్రక్కన పడేసిన ఘటన జమ్మికుంట మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం తనుగుల - శంభునిపల్లి గ్రామాల మధ్యలో పరిమళ కాలనీ దగ్గర రోడ్డు పక్కన పత్తి చెనులో రగ్గు, బ్లాంకెట్ లో మూట కట్టి ఉండగా దుర్వాసన వస్తుందని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న జమ్మికుంట పోలీసులు మృతదేహం పై గాయాల ఆనవాళ్లు ఉన్నాయని గుర్తించి మృతుడి ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు.మృతిని వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని వారు తెలిపారు.



## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన మెట్‌పల్లి డి ఎస్ రాములు.

ఉమ్మడి మేడిపల్లి,నవంబర్28 (జనంసాక్షి):మేడిపల్లి మండలంలోని సర్పంచ్ నామినేషన్ కేంద్రంగా ఉన్న మేడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మెట్ పల్లి డి ఎస్ పి రాములు, కోరుట్ల సి ఐ సురేష్ బాబు తో కలిసి పరిశీలించడం జరిగింది.విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలను కాపాడుతూ,ప్రజలు పోలీసు వారికి సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని మేడిపల్లి, భీమారం మండలాల్లోని ప్రజలని కోరారు. మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## పట్టణ యువకుడికి వైద్య విభాగం లో మాస్టర్ డిగ్రీ.

**ఎండీ ఫిజీసియాన్ గా పిపొ్పజీ లోకేష్ చంద్ర**



రాయికల్ (జనం సాక్షి): రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ఆర్ఎంపీ వైద్యులు,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పిపొ్పజీ మహేందర్ బాబు తనయుడు పిపొ్పజి లోకేష్ చంద్ర వైద్య విభాగం లో మాస్టర్ డిగ్రీ పట్టా సాధించాడు.డా.లోకేష్ చంద్ర రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు,హైదరాబాదులోని నారాయణ కళాశాలలో ఇంటర్ విద్య,అలాగే మెడిసిటీ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి చదువు పూర్తి చేసి,అదే కళాశాల నుండి మాస్టర్ డిగ్రీ ఎండి ఫిజీషియన్ గా పట్టా సాధించాడు.ప్రస్తుతం లోకేష్ చంద్ర సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎండి పిజిసియాన్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.కాగా రాయికల్ పట్టణం నుండి వైద్య విభాగంలో మాస్టర్ డిగ్రీ సాధించినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు

బోధన్(జనంసాక్షి): డివిజన్ పరిధిలోని కోటగిరి, పోతంగల్, సాలూర మండలంలో జరుగుతున్న సర్పంచు, వార్డు మెంబర్ల నామినేషన్ కేంద్రాలను శుక్రవారం బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు పరిశీలించారు. ఈ మేరకు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే వరుస సంఖ్యలో వారిని నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎల్పిఓ నాగరాజు ఆదేశించారు. ఆయన వెంట సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, మండల అధికారులు ఉన్నారు.



## వడ్డేపల్లి లో అంగన్వాడి సెక్టార్ మీటింగ్

నిజంసాగర్ నవంబర్ 28 (జనంసాక్షి)

నిజం సాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందించాలని సూచించారు. వచ్చే నెల ఐదో తారీకు లోపు పిల్లలకు ఫోటో క్యాప్చర్ పూర్తి చేయాలని అలాగే పిల్లల బరువును కొలిచి నివేదికను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగన్వాడి సిబ్బంది ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డులో ఫిట్ అయిన వారికి సూటబుల్ ఉద్యోగం కల్పించాలి

**ఆర్జీ-2 ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్**



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 28 (జనంసాక్షి) :** కొత్తగూడెం కార్పోరేట్ మెడికల్ బోర్డులో ఫిట్ అయిన ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ పోస్టు కాకుండా సూటుబుల్ ఉద్యోగాన్ని ఇవ్వాలని ఆర్జీ-2 ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గనిలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులు అందరూ కలిసి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చి రద్దు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి విభాగంలో గెలిచిన కార్మిక సంఘాలు ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి నాలు లేబర్ కోర్టులో అమలు కాకుండా చూడాల్సిన బాధ్యత మీదే అని హెచ్చరించారు. హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలను చేపడుతూ కార్మికులకు తెలియజేడం జరుగుతుందన్నారు. అదే విధంగా మైనింగ్ స్టాఫ్, ఎలక్ట్రిషియన్‌లకు, ఫిట్టర్స్‌కి మెడికల్ బోర్డులో సూటబుల్ జాబ్ ఇవ్వకుండా సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్‌గా ఇవ్వడాన్ని హెచ్ఎంఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రతినెలా రెండు మెడికల్ బోర్డులు పెట్టాలని 70శాతం పైన అన్‌ఫిట్ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సర్ఫేస్ మజ్దూర్ పోస్టులను భర్తీ చేయకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని తక్షణమే మదర్‌మైన్‌ను పరిగణలోకి తీసుకుని సర్ఫేస్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సెంట్రల్ ఉపాధ్యక్షులు అయాజ్, సంపత్ సురేష్, రవీందర్, మహేష్, సుమంత్ రెడ్డి, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

రౌడీ షీటర్లు బైండోవర్

**ఎస్ఐ ఆవుల తిరుపతి**

**వీణవంక నవంబర్ 28 (జనంసాక్షి)**

వీణవంక స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వీణవంక మండలంలోని సుమారు 30 మంది రౌడీషీటర్స్,బెల్ట్ షాప్ యజమాలను బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ ?ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని, పోలింగ్ రోజున ఓటర్లు నిస్సంకోచంగా వచ్చి తమ ఓటు హక్కును ఎవరైనా ఓటర్లను బెదిరించినా,ప్రలోభాలకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు. ?ఎన్నికల సందర్భంగా ఎవరైనా మద్యం అమ్మిన కేసు నమోదు చేస్తామని తెలిపారు.





## సర్పంచ్ బరిలో నేరళ్ల జ్యోతక్క

కొనరావుపేట(జనంసాక్షి): మండలంలోని శివంగలపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతక్క నామినేషన్ దాఖలు చేశారు.

## సర్పంచ్ బరిలో మిర్యాల్‌కార్ బాలాజీ

**ధర్మారం గ్రామ సర్పంచ్‌గా నామినేషన్**



కొనరావుపేట(జనంసాక్షి):బీజేపీ కొనరావుపేట మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ధర్మారం గ్రామ సర్పంచ్‌గా నామినేషన్ వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , మండల ఎలక్షన్ ఇంచార్జీ కోలా కృష్ణస్వామి, పురుషోత్తం రావు, వెలిశాల రవి జవాజీ తిరుపతి వంతడుపుల సుధాకర్, దుర్గం తిరుపతి ముష్ణం శ్రీనివాస్ మిర్యాల్ కారు హరీష్ మైలారం వెంకటేష్ అన్నబోయిన అభిషేక్ మల్లివేని విజయ్ ఆకుల నాగరాజు కమటం హరీష్ ఆసరి అరవింద్ తంగళ్ళపల్లి రాములు గంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రెండవ రోజు సర్పంచ్ నామినేషన్లు 149..

**వార్డ్ మెంబర్లకు నామినేషన్లు 301..**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (జనంసాక్షి)**
మొదటి విడుత సర్పంచ్ ఎన్నికలలో రెండవ రోజు శుక్రవారం బరిలో వుండే ఆభ్యర్థులు నామినేషన్లు వేశారు.వేములవాడ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో రెండవ రోజు సర్పంచ్, వార్డ్ సభ్యుల కోసం పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వేములవాడ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో 585 గ్రామపంచాయతీలకు 149 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా,రెండు రోజులలో 191 నామినేషన్లు వేశారు. 748 వార్డు సభ్యులకు 301 మంది వార్డు సభ్యులు దాఖలు చేయగా రెండు రోజులలో 332 వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.నేటితో చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు వేయనున్నారు.


## వాహనాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్స్

**నిజంసాగర్ నవంబర్ 28 (జనంసాక్షి)**
మామ నగర్ మండలంలోని నర్వా గేటు వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్స్ శుక్రవారం నాడు వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కూడా ఉన్నందున వాహనదారులు వాహనాల్లో 50 వేల కంటే ఎక్కువ నగదును కలిగి ఉండరాదని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎవరికైనా కఠిన చర్యలు ఉంటాయని సూచించారు ఆర్ఐ సాయిలు పోలీస్ సిబ్బంది ఉన్నారు



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

సిరిసిల్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నవంబర్ 26 కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు 79 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు ఇంచార్జీ హెచ్ఎం స్వప్న, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి.రాజలింగము,వైదేహి,విమోచన, వసంత, తిరుపతి,రమేష్ రవి,భూపాల్ రెడ్డి, వెంకట్రాములు, నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.బోధన్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో మహాత్మ జ్యోతిబారావు పూలే వర్ధంతి వేడుకలను బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన లిఫ్ట్ పార్టీ బోధన్ డివిజన్ అధ్యక్షులు దాల్మల్ పోశెట్టి మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్, మంగేష్, నరేందర్, సాయి తదితరులున్నారు. గంభీరావుపేట మండలంలో ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ దేవేందర్ వీరబోయిన రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ కోశాధికారి దేవదాస్ మండల మత్స్యశాఖ అధ్యక్షులు దేవేందర్ చాత్ర బోయిన బాలయ్య దండ బోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు










## విద్యార్థినిల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**జిల్లా షీ టీమ్**

గంభీరావుపేట నవంబర్ 28 (జనంసాక్షి):జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సంద్రశిస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ / ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం రోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి , వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని,ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏ. ఎస్.ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్రావు పల్లె చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన రూలర్ సిఐ మొగిలి

**ముస్తాబాద్ నవంబర్ 28 (జనంసాక్షి):**
గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా ముస్తాబద్ మండలంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావు పల్లె వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే



పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రూలర్ సిఐ మొగిలి స్థానిక ఎస్సై గణేష్ ,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## రగ్బీ పోటీలకు హర్షిత్ ఎంపిక



సుల్తానాబాద్(జనంసాక్షి) కేరళ మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థి చిలువేరి హర్షిత్ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు అండర్-%17 విభాగంలో ఎంపికకాగా ప్రిన్సిపాల్ సిజ్జు ఎస్ నాయర్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నాయర్, ఉపాధ్యాయులు హర్షిత్‌కు అభినందనలు తెలిపారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మారావుపేట్ ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కార్



**సదా శివనగర్ (జనంసాక్షి):**
సదాశివ నగర్‌మండలంలోని ధర్మారావుపేట్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డుకు ఎంపికైంది. కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు ఎంఈఓ యోసేఫ్ తెలిపారు. జిల్లా స్థాయిలో 8 పాఠశాలను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో సదాశినగర్ మండలం ధర్మరావుపేటకు అవార్డు దక్కడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాజు, కృష్ణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి

**నేత్రదాత కీర్తిశేషులు రామగిరి అభిలాష్ సంస్మరణ సభలో వక్తల పిలుపు**

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 28 (జనంసాక్షి) : అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి , గౌరవ సలహాదారు నూక రమేష్, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, రాజమహేంద్ర రెడ్డిలు అన్నారు. ఇటివల రామగిరి అభిలాష్ 18న మృతి చెందగా అతని నేత్రాలను దానం చేసి ఇద్దరి జీవితాలలో వెలుగులు ప్రసాదించారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు.

02: అభినందన పత్రాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## పిల్లల పుట్టినరోజు సందర్భంగా అన్నదానం




**గంభీరావుపేట నవంబర్ 28 (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం గజసింగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థిని లౌక్య శ్రీ జన్మదినం సందర్భంగా ఆమె తల్లిదండ్రులు దొమ్మాట లతిక శేఖర్ దంపతులు పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం 25 కేజీల బియ్యం, తాజా కూరగాయలు, గుడ్లు, స్వీట్లతో కలిపి సుమారు నాలుగు వేల రూపాయల విలువైన పదార్థాలను పాఠశాలకు సమర్పించారు.గత నాలుగు నెలలుగా ఈ పాఠశాలలో పిల్లల పుట్టినరోజుల సందర్భంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక మంచి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాలోతు రవి మాట్లాడుతూ, “ఇటువంటి మంచి కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించి, మానవతా విలువలను పిల్లల్లో పెంపొందించుకోవాలని, పాఠశాలను అన్ని రంగాల్లో మరింత మెరుగుపరచుకోవాలని” తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాశం తిరుపతిరెడ్డి, ఎర్ర అంజయ్య, ఎర్ర సత్యనారాయణ, సురేష్, సుమలత, రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ఆర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**నర్సింగరావు**

**గంభీరావుపేట నవంబర్ 28 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రోజు గ్రామ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు నడవాలని, గ్రామంలో సర్పంచి, వార్డ్ మెంబర్లతో సహా అన్ని స్థానాలు గెలిచే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ రమేష్, చిలుక నాదం,శివంది దేవేందర్, దోమకొండ హమ్మయ్య, సత్తయ్య, రవికుమార్, బండ ప్రభాకర్, సురేందర్, అంజయ్య, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ లో చేరిన హనుమాన్ తండా యూత్

**బిఆర్ఎస్ నాయకులు**

రుద్రంగి నవంబర్ 28 (జనంసాక్షి):రుద్రంగి మండల కేంద్రంలో ని ఉమ్మడి మానాల కు చెందిన హనుమాన్ తండా యూత్ ప్రెసిడెంట్ తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ వినోద్,కార్యదర్శి రవి,దేగవత్ కళ్యాణ్ తోపాటు నాయకులు దాదాపు 30 మంది శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యూత్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి కాబట్టే ఇతర పార్టీల నుండి యువత నాయకులు కార్యకర్తలు ఇటీవల కాలంలో కాంగ్రెస్ లో చేరుతున్నారని మొన్నటికి మొన్న ఉమ్మడి మానాలకు చెందిన దాదాపు 200 మంది కి పైగా టిఆర్ఎస్, బిజెపిల నుండి చేరారని, అందులో భాగంగా నేడు ఉమ్మడి మానాల కు చెందిన హనుమాన్ తండా టిఆర్ఎస్ యూత్ సభ్యులు 30 మంది పార్టీలో చేరారని వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించానని తెలిపారు. రానున్న రోజులలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల సహకారంతో ఉమ్మడి మానాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమ్ జలపతి తో పాటు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర శంకర్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక



రుద్రంగి నవంబర్ 28 (జనంసాక్షి):హైదరాబాద్ మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన మానాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్యాక్స్ డైరెక్టర్ బుర్ర శంకర్ గౌడ్.ఈ సందర్భంగా వారికీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల అందరిని సమన్వయము చేసుకుంటూ మానాలా గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి పీసరి భూమన్న,రాజారామ్, జుల భూమన్న మరియు గ్రామశాఖ అధ్యక్షులు నాయిని రాజేశం,ఉపాధ్యక్షుడు గంగ నర్సయ్య తదితరులు ఉన్నారు.

## అడవి పందుల దాడి లో పంట నష్టపోయిన రైతు

రుద్రంగి (జనంసాక్షి):రుద్రంగి మండల కేంద్రంలో గల రైతు కంటే రెడ్డి కి చెందిన రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో వరి పంటను పండించగా అట్టి పంట లో గత రాత్రి అడివి పందులు దాడి చేయగా అందులో ఒక ఎకరం పంట పొలం పూర్తిగా ధ్వంసం అయినట్లు రైతు కంటే రెడ్డి తెలిపారు.ఇట్టి ధ్వంసమైన వరి పంటను స్థానిక వ్యవసాయ అధికారి రైతుతో కలిసి శుక్రవారం పరిశీలించారు.వరి పంట పొలంలో పందుల దాడిలో నష్టపోయిన పంట నష్ట పరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు.



# నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు నివాళులు

**ఎడపల్లి, నవంబర్ 28 ( జనంసాక్షి ) :** ఈరోజు ఏ ఆర్ పి క్యాంప్ గ్రామంలో 28 11 1955, 70 సంవత్సరాల క్రితం లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు మరియు యజమాన్యానికి జరిగిన పోరాటంలో లో భాగంగా ఏ ఆర్ పి క్యాంప్ గ్రామంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు కార్మికులు రాజయ్య రామయ్య రాములు అమరులైనారు గత 70 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం 28 నవంబర్ రోజు ముగ్గురు కార్మికులకు నివాళు లర్పించి మజ్దూర్ సభ మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పూలమాలలు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తారు ఈ సంవత్సరం కూడా కార్మికులు మరియు అమరులైన కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మజ్దూర్ సభ నాయకులు సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ కార్మికులకు మరియు యజమాన్యానికి జరిగిన ఉద్యమంలో ఆరోజు ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు శృతి చినహంగా మద్దూర్ సభ ఆధ్వర్యంలో ఇక్కడ నిర్మాణం చేపట్టి ప్రతి సంవత్సరం నివాళు లర్పిస్తున్నాం మరి వచ్చే సంవత్సరం వరకు కూడా దాన్ని శృతి చినహాన్ని మరి అక్కడ ప్రాంగణాన్ని




పెద్దగా నిర్మాణం చేస్తామని చెప్పారు అమరవీరుడు రాజయ్య మనుమడు తోట రాజశేఖర్ ఎడి ఈ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ 1955లో జరిగిన ఉద్యమం భారత కరెన్సీ లో జీతాలు చెల్లించాలని కార్మికులకు మంచి వసతులు కల్పించాలని ఉద్యమంలో పోలీసు కాల్పుల్లో అమరులైన వారికి జోహార్లు తెలియజేస్తూ వారి యొక్క శృతి చిన్న హాన్ని పునర్నిర్మాణానికి మాజీ కార్మికుల కుటుంబ సభ్యులు గ్రామస్తులు తమ వంతు వంతు సహకారాన్ని అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మజ్ను సభ కార్మిక నాయకులు సాంబశివరావు, నర్సింలు గౌడ్‌బీ మమ్మద్ కాజా, పుల్కా స్వామి, రమేష్, షాబుద్దీన్ గ్రామస్తులు ఎంఏ వాహబ్బారి ,టీ రాజు, నాయిని బలరాం, రామ్ గోపాల్, శ్రీనివాస్ గౌడ్, రాము గౌడ్, ఎండి ఉబేద్, శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# సౌదీ అరేబియాలో 'సాటా' వలస జీవులకు ఆశాదీపం

**సుతారి ధర్మయ్య కుటుంబానికి**

**రూ. లక్ష సాయం**

**రాయికల్ నవంబర్ (జనంసాక్షి):**గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్థివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో వారికి రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ వారికి అందించడంలో,ఇండియన్ ఎంబసీ వారితో మాట్లాడడం...సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ వారి కృషి అభినందనీయమని అన్నారు.మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల



పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు.సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్,క్రాంతి, పాల్గొన్నారు.

సాటా రియాద్ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చను సాటా కోర్ టీం సభ్యులు మల్లేశన్, శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్లూరి, ప్రీతి చౌహాన్, సునీతఅవినాష్, ముదిగొండ శంకర్, మహ్మద్ నూరుద్దీన్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, దూడం సంజీవ్, పళ్ళికొండ సంజీవ్, సింగూ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, యోగేష్ బాబు, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్, మహమ్మద్ కమిల్ అభినందనలు తెలియజేశారు.

# భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

బాన్సువాడ నవంబర్ 28 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి శుక్రవారం భారీ చేరికలు జరిగాయి. బీర్కూర్ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలు జోగు నర్సింలు, పందుల సుధాకర్, గుడి కొండ సాయిలు, కొండు పండరి, తుకారాం, కమ్మరి బాబు, దుర్గయ్య, హన్మండ్లు, కొండ్రరాములు, పోతురాజు రాజు, నిరుడి రాజు, లస్మాపురం దశరథ్ లు బాన్సువాడ లోని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సంధర్భంగా అయన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన



మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోనికి తీసుకెళ్లాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నాగన్‌పల్లి సర్పంచ్ బరిలో మచ్కూరి వినోద్ కుమార్

బోధన్ (జనంసాక్షి) : బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామ సర్పంచ్ బరిలో యువ నాయకుడు మచ్కూరి వినోద్ కుమార్ శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ పెద్దల సలహాలు సూచనల మేరకు గ్రామాన్ని మరింత ముందుకు సాగే విధంగా ప్రభుత్వ నిధులు, పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటారని ఈ మేరకు ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికలలో ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆయన కోరారు.

## నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి సన్మానం



గంభీరావుపేట నవంబర్ 28(జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఆర్.ఎం.పి ఉమ్మడి జిల్లా మరియు మండల అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ శుక్రవారం రోజు ఘనంగా సన్మానించారు. మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులు షబ్బీర్ ఎన్నుకోగా వారిని ఆర్.ఎం.పి మండల అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ సన్మానించారు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోజిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గాండ్ల రవి, తోపాటు, శ్రీనివాస్ గౌడ్, దండవేని నర్సింలు, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



పెద్ద కొడప్గల్ నవంబర్ 28 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలం అంజనీ గ్రామ ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఎంఈఓ ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మిడ్లైన్ టెస్ట్ పరీక్ష ఫలితాలను 30వ తేదీ లోపు ఆన్లైన్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను క్రమం తప్పకుండా ప్రతిరోజు చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,